



అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని

అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

J V NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -117 గురువారం 17 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## జమ్మూకశ్మీర్ కు పూర్తి రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలి

### మోదీకి రాహుల్ గాంధీ, ఖర్గే లేఖ

ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఈ నెల 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కు పూర్తి స్థాయి రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని కోరారు. లధఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. జమ్ముకశ్మీర్ కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరిస్తామని గతంలో మీరు హామీ ఇచ్చారని రాహుల్, ఖర్గే గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు పూర్తి రాష్ట్ర హెూదా కోసం డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వారి అభ్యర్థన న్యాయసమ్మతమైనదని చెప్పారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హెూదా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని... జమ్మూకశ్మీర్ విషయంలో ఆలస్యం చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించాయి.





## నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం..

### ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు

భారత సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలన్న సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్

ఆధునిక యుద్ధ సన్నాహాల్లో సైబర్ దాడులు, డ్రోన్ ఆధారిత దాడులు కీలక పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్య

మన శత్రువులు నిరంతరం కొత్త సాంకేతికతలను అవలంబిస్తున్నారన్న జనరల్ చౌహాన్

2లో



## 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది

### : రేవంత్ రెడ్డి-చంద్రబాబు భేటీపై కేటీఆర్

ముసుగు వీడింది.. నిజం తేటతెల్లమయిందని కేటీఆర్ ట్వీట్

తెలంగాణ వ్యతిరేకిని గెలిపించినందుకు ప్రజలకు బూడిద మిగులుతోందని హెచ్చరిక

కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో తేలిపోయిందన్న కేటీఆర్



హైదరాబాద్ **జూలై16(జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. "ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయింది.. 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది" అంటూ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.
"తెలంగాణ వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి... బూడిద తెలంగాణ ప్రజలకి!" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో




## జలవివాదాలకు ఉన్నతస్థాయి కమిటీ

### సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

ఇచ్చిపుచుకునే వాతవరనంలో చర్చలు జరిగాయన్న నిమ్మల

న్యూఢిల్లీ,**జూలై16(జర్నలిస్ట్ వార్త):**
తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు..

మిగతా 2లో



## జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం




31 జెడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నట్లు వెల్లడి
5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని వెల్లడి
12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులను గుర్తించినట్లు వెల్లడి

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత



## 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు మంత్రివర్గం ఆమోదం

కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్ర మంత్రివర్గం

శుభాంశు శుక్లను అభినందిస్తూ తీర్మానం

మంత్రివర్గ సమావేశ వివరాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ,**జూలై16(జర్నలిస్ట్ వార్త):**
కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన' పథకానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.

మిగతా 2లో



## ప్రభుత్వానికి విపత్తుగా శాంతిభద్రతలు

ఫుల్ టైమ్ హెూంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నాం: కేటీఆర్ ఫైర్

24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారన్న కేటీఆర్

రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం అధికార యంత్రాంగం పని చేస్తోందని విమర్శ

2లో

## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే

కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ

టెలమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం

సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ,**జూలై16(జర్నలిస్ట్ వార్త):** తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.

మిగతా 2లో

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

## ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం



(మొదటి పేజి తరువాయి)
గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయింది

(మొదటి పేజి తరువాయి)
ఇరు రాష్ట్రాల సమావేశంలో బనకచర్ల గురించి చర్చకు రాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుకాయించారని ఆరోపించారు. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పజెప్పటం కోసమే రేవంత్ రెడ్డి గద్దెనెక్కారా? అని నిలదీశారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు."కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో ఈరోజుతో తేలిపోయింది. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి సరిహద్దులు చెరిపేయి. అప్పుడు తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!" అని రాసుకొచ్చారు.ఒక్క మాట గుర్తు పెట్టుకో... ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావని హెచ్చరించారు. "ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని తప్పక పడతాం!" అని హెచ్చరించారు.

# బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు



(మొదటి పేజి తరువాయి)
అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ- కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలిమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ- సందర్భంగా టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, **జూలై16(జర్నలిస్ట్ వార్త):** త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ-సీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీ-సీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు- తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ-సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది.ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ-సీ, ఎంపీటీ-సీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ-సీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీ-గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

### లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత

హైదరాబాద్ **జూలై16(జర్నలిస్ట్ వార్త):**



తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు డిమాండ్ చేశారు. లంచం డబ్బు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి 31న కనకరత్నం పదవీవిరమణ పొందారు. అయితే, ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు- పొడిగిచింది. కాగా సొంత శాఖలోని డీఈ తాండూరు నుంచి వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరగా.. కనకరత్నం రూ.50వేలు లంచం అడిగారు. దీంతో డీఈ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కనకరత్నం లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయంతోపాటు- కేపీహెచ్‌బీ కాలనీలోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. భారీగా నగదు, ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం కనకరత్నంను అరెస్టు చేసినట్లు- ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.

# జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా

### సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలన్ పిటిషన్లు

### మరో రెండు వారాలకు విచారణను వాయిదా వేసిన హైకోర్టు

అమరావతి,**జూలై16(జర్నలిస్ట్ వార్త):**
వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై నిన్న హైకోర్టులో విచారణ జరిగింది. సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని వైఎస్ జగన్‌తో సహా పలువురు వైసీపీ నేతలు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే.ఇప్పటికే ఈ కేసు దర్యాప్తుపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించింది. నిన్నటి విచారణ సమయంలో వాదనలు వినిపించేందుకు సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరడంతో విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది.
కాగా, వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో వైసీపీ కార్యకర్త సింగయ్య ప్రమాదవశాత్తు కారు కిందపడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఈ ఘటనపై వైఎస్ జగన్‌తో పాటు కారు డ్రైవర్, పలువురు వైసీపీ నేతలను నిందితులుగా చేర్చి పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రభుత్వానికి విపత్తుగా శాంతిభద్రతలు

హైదరాబాద్ **జూలై16(జర్నలిస్ట్ వార్త):**
మలక్ పేట్ లో సీపీఐ నేత చందునాయక్ ను దుండగులు తుపాకీతో కాల్చి చంపిన సంగతి తెలిసిందే. మరోవైపు మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నేత, పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనిల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
రాష్ట్ర యంత్రాంగం మొత్తం వ్యక్తిగత ప్రతీకార రాజకీయాల కోసం, రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం పని చేస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని నడిపిస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని అన్నారు. ఎలాంటి అనుభవం, అవగాహన లేని వ్యక్తి సీఎం కుర్చీలో కూర్చుంటే ఏం జరుగుతుందో చూస్తున్నామని ఎద్దేవా చేశారు.
బీఆర్ఎస్ హయాంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉండేదని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ హయాంలో 24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారని అన్నారు. క్షీణిస్తున్న శాంతిభద్రతలు, అభద్రతాభావం రేవంత్ ప్రభావానికి ఓ విపత్తుగా మారిందని చెప్పడానికి ఇది ఒక స్పష్టమైన ఉదాహరణ అని చెప్పారు.

# నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం..

### ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ చౌహాన్ సంచలన వ్యాఖ్యలు

ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కోవడానికి సంప్రదాయ ఆయుధాలు సరిపోవని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. భారత సైన్యం అత్యాధునిక సాంకేతికత, ఆధునిక యుద్ధ వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ మేరకు గతంలో 'ఆపరేషన్ సిందూర్'ను ఉదహరిస్తూ ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు.
మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఒక రక్షణ సదస్సులో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ.. సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. "ప్రస్తుత యుద్ధాలను గత కాలపు ఆయుధాలతో గెలవడం సాధ్యం కాదు. ఆధునిక యుద్ధం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ టెక్నాలజీ, సైబర్ వార్‌ఫేర్, అధునాతన ఆయుధ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ వంటి కార్యకలాపాలు ఈ వాస్తవాన్ని స్పష్టంగా చూపించాయి" అని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్ విజయం ఆధునిక యుద్ధ పద్ధతులు, సాంకేతికత ప్రాముఖ్యతను రుజువు చేసిందని జనరల్ చౌహాన్ పేర్కొన్నారు.
ఆధునిక యుద్ధ సన్నాహాల్లో సైబర్ దాడులు, డ్రోన్ ఆధారిత దాడులు, ఇంటెలిజెన్స్ ఆధారిత కార్యకలాపాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని జనరల్ చౌహాన్ తెలిపారు. భారత సైన్యం ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి తన సామర్థ్యాలను నిరంతరం అప్‌గ్రేడ్ చేసుకోవాలని, అందుకు ప్రభుత్వం, రక్షణ పరిశోధన సంస్థల సహకారం అవసరమని పేర్కొన్నారు. "మన శత్రువులు నిరంతరం కొత్త సాంకేతికతలను అవలంబిస్తున్నారు. మనం కూడా వాటికి తగ్గట్టుగా ముందుకు సాగాలి. ఆపరేషన్ సిందూర్ లాంటి విజయాలు మన సామర్థ్యాన్ని చూపిస్తాయి. కానీ మనం ఇంకా చాలా ముందుకు వెళ్లాలి" అని ఆయన అన్నారు.భారత సైన్యం ఇటీవల డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) సహకారంతో అత్యాధునిక డ్రోన్ టెక్నాలజీ, సైబర్ రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేస్తోంది. జనరల్ చౌహాన్ ఈ ప్రయత్నాలను ప్రశంసిస్తూనే, రక్షణ బడ్జెట్‌లో సాంకేతిక పరిజ్ఞానానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు మంత్రివర్గం ఆమోదం

(మొదటి పేజి తరువాయి)
2025-26 నుంచి ఆరేళ్ల కాలానికి ఈ పథకం 100 జిల్లాలను కవర్ చేసేలా ప్రణాళిక రూపొందించారు.వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంట కోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేయడానికి గోదాముల సదుపాయం, నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడం వంటి లక్ష్యాలతో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని రూపొందించారు. 11 శాఖల్లోని 36 పథకాలు, రాష్ట్రంలోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తారు.కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఎన్టీపీసీకి రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతరిక్ష కేంద్రంలో 18 రోజులు గడిపి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం చేశారు.


# మా కూటమి గెలుస్తుంది..

### నేనే ముఖ్యమంత్రిని అని బీజేపీ చెప్పింది: పళనిస్వామి

**వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు**

**గెలిచిన కూటమికి తమ పార్టీయే నాయకత్వం వహిస్తుందన్న పళనిస్వామి**

**అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్న బీజేపీ, అన్నాడీఎంకే**



తమిళనాడులో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి విజయం సాధిస్తుందని, తానే ముఖ్యమంత్రి అవుతానని బీజేపీ స్పష్టం చేసిందని అన్నాడీఎంకే నాయకుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామి అన్నారు.తమిళనాడులో 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నందున బీజేపీకి అన్నాడీఎంకే ఒక షరతు విధించింది. ఎన్నికల్లో గెలిస్తే తమ పార్టీనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బీజేపీకి స్పష్టం చేసింది.ఈ క్రమంలో పళనిస్వామి మాట్లాడుతూ, కూటమి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమికి తమ పార్టీనే నాయకత్వం వహిస్తుందని ఆయన అన్నారు. ఇది తన నిర్ణయమని కూడా పేర్కొన్నారు. తానే ముఖ్యమంత్రి అవుతానని బీజేపీ కూడా ప్రకటించిందని వెల్లడించారు. అంతకుమించి ఇంకేం కావాలని ఆయన ప్రశ్నించారు.2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేశాయి. అయితే జయలలితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అన్నామలై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటే తాము ఎన్డీయేలో ఉండబోమని 2023లో అన్నాడీఎంకే ప్రకటించింది. గత లోక్ సభ ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేయడం వల్ల డీఎంకేకు లాభం చేకూరింది. ఇటీవల అన్నామలైని సారథ్య బాధ్యతల నుంచి తొలగించిన బీజేపీ, అన్నాడీఎంకేతో కలిసి వెళ్లాలని నిర్ణయించుకుంది.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలి.

## - తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ

**ఖమ్మం బ్యూరో/జులై16(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మనమంతా ధృడచిత్తంతో పని చేయాలన్నారు. తెలంగాణ విద్యా కమీషన్ తరపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేశామని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగ్గా జరిగేలా, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని అన్నారు. ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు, అందులో 2 పాఠశాలలను క్యాటగిరి ఒకటి క్రింద, 9 పాఠశాలలను క్యాటగిరి రెండుగా విభజించాలని అన్నారు. క్యాటగిరి 1 లోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి, వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్స్, స్పోర్ట్స్, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు. క్యాటగిరి 2 లోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి 2 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. క్యాటగిరి 1 లో సిరిపురం, జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు, వీటిని పూర్తిస్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు. క్యాటగిరి 1 లోని 2 పాఠశాలల్లో 25 నుంచి 30 తరగతి గదులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కార్పోరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలని, గ్రీన్ బోర్డు, డ్యూయల్ డెస్క్, ఫ్యాన్, లైట్లు ఏర్పాటు చేయాలని, తరగతి గదిలో



వెంటిలేషన్ ఉండాలని, విద్యుత్ వైరింగ్ పక్కాగా జరగాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు క్లాస్ రూమ్ వెళ్ళే వాక్ వే కలర్ ఫుల్ గా, ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో గ్రంథాలయం, ల్యాబ్స్, స్పోర్ట్స్ సౌకర్యాలు కామన్ గా నిర్మించాలని తెలిపారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా వుండాన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వేసే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని, మార్కెట్ రేటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులు ఉండాలని, వీరిలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదించాలని, చెక్కుల ద్వారానే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. పాఠశాలలోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్ గా వేయి రూపాయల ఫీజు వసూలు చేసి స్కూల్ కార్ఫస్ ఫండ్ సృష్టించాలని, భవిష్యత్తులో ఎటువంటి మరమ్మత్తు పనులు, పాఠశాల నిర్వహణ కోసం ఆ నిధులు వినియోగించాలని అన్నారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్, ఉపాధి హామీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. దీనిని ప్రత్యేక శ్రద్దతో అమలు చేయాలని అన్నారు. 11 ప్రభుత్వ పాఠశాలలను ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన కార్యక్రమంలో ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, 11 పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్యాటగిరి 1 లో అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. క్యాటగిరి 2 లో ఉన్న 9 పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, విద్యా శాఖ ఈఈ విన్సెంట్ రావు, మండల విద్యా శాఖ అధికారులు, విద్యా శాఖ డిఈ లు, ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి సమిష్టిగా సహకరిస్తాం

### : పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు

### 40 మందికి పైగా నూతన విద్యార్థుల చేరికపై హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

**చెన్నారావుపేట/జూలై16(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించబడింది .ప్రధానోపాధ్యాయులు తేజావత్ జయ అధ్యక్షతన 70 మందికి పైగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో పాఠశాల యొక్క నూతన అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల హాజరు, పఠనాభ్యాస పురోగతి,నాణ్యతపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం జయ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం అందరూ కలసి పనిచేయాలని కోరారు. పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి కొరకు తమ వంతు సహకారం అందిస్తామని, జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా అభివృద్ధి చేయుటకు తగిన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠ్య మరియు సహపాఠ్య కార్యక్రమాలలో మండల, జిల్లా,



రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బహుమతులు పొందడాన్ని ప్రశంసించారు. 40 మందికి పైగా నూతన విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో నమోదు కావడం,పదవ తరగతి విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో 70 మందికి పైగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి ఎల్ మొగిలి జి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న,హంస రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్లు జాహేద్, షాదాబ్ పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ధర్మసాగర్/జూలై16(జర్నలిస్ట్ వార్త):** కాజీపేట మండలంలోని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రాంపూర్ గ్రామ పరిధిలో 6కోట్ల 34లక్షలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు, త్రాగు నీటి పైప్ లైన్, వాటర్ సంప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు బుధవారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాంపూర్ గ్రామ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడా లేని విధంగా 2కోట్ల రూపాయలతో ప్రధాన రహదారి నుండి రాంపూర్ గ్రామం వరకు డబుల్ లైన్ సిసి రోడ్డు నిర్మాణం చేసుకున్నామని అన్నారు. రాంపూర్ గ్రామంలో ప్రతీ గల్లీలో సిసి రోడ్డు, డ్రైన్ల నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికి కోటి 24లక్షలతో సంప్ నిర్మాణం చెసుకుంటున్నట్లు వివరించారు. గ్రామంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత నాదని స్పష్టం చేశారు. ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని సూచించారు. రాంపూర్ మరియు స్టేషన్ పెండ్యాలలో స్మశాన వాటికలు కావాలని, మేయర్ ప్రత్యేక దృష్టితో మంజూరు చేయాలనీ కోరారు. గ్రామానికి, గ్రామ ప్రజలకు ఉపయోగపడే పనికి గ్రామస్తులు సహకరించాలని తెలిపారు. ఏ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందో ప్రజలు గమనించాలని పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పై







8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజకవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వంగా, పేదవర్గాల ప్రభుత్వంగా పని చేస్తోందని పేర్కొన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్, ఈఈ, డిఈ ఇతర బల్దియా అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిల్లా



**రాయపర్తి/జులై16(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రానికి చెందిన కుంట రామ్మూర్తి తండ్రి సాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని బుధవారం మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల సురేందర్ రావు,ఎండి నయీమ్,బక్కతట్ల సాయిలు,కసర బోయిన శ్రీనివాస్,నాగుల రాంబాబు,కుంట మధు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లి అంగన్వాడి కేంద్రంలో గోరింటాకు వేడుక



**రాయపర్తి/జులై16(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం కాట్ర పల్లి గ్రామంలోని అంగన్వాడి 2 కేంద్రంలో ఆషాఢ మాసం సందర్భంగా అంగన్వాడి టీచర్ ఎండీ యాకుబి ఆధ్వర్యంలో బుధవారం గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు,బాలింతలు, గర్భిణిలు,చేతులకు గోరింటాకు పెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు.

### ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**ఖమ్మంబ్యూరో/జులై16(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. రాచా శ్రవణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి డా. రమేష్ , ట్రెజరర్ డా. రత్న మనోహర్ , జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బుధవారం కలావతి భాయ్ మేడం సమక్షంలో విధి నిర్వహణలో బాధ్యతగా పని చేస్తూ ఆకస్మికంగా మృతిచెందిన డేటా ఎంట్రీ ఆపరేటర్ వర ప్రసాద్ మరియు ఆశా వర్కర్ మోదుగు సులోచన , కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. వీరి నిబద్ధతగల సేవలకు గౌరవంగా మరియు మద్దతుగా ఈ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు చందు నాయక్ , రామారావు , ఎన్‌హెచ్ఎం దుర్గా , అన్ని విభాగాల వైద్యులు మరియు డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయ సిబ్బంది కమల్ల రవితేజ, నవీన్, నాగరాజు, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని అందించిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణచైతన్య రెడ్డి.

### - కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు.



**చెన్నారావుపేట/జులై16(జర్నలిస్ట్ వార్త):** ఇటీవలే చెన్నారావుపేట కాలనిలో నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మకంటి కొమ్మాలు అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మండల బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు 50కేజీల బియ్యాన్ని నేడు స్థానికుల ద్వారా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు నర్మెట సాంబయ్య,బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాధు నర్సింగరావు, నాయకులు పందిర్ల రాజేందర్ బారేపాక నవీన్, జెంగిలి అజయ్, తీగల అజయ్, అందె ప్రవీణ్, బొమ్మకంటి సాగర్, సందీప్, మాదాసి శంకర్, బొమ్మకంటి మల్లయ్య, పోషాలు, మాట్టేవాడ మస్తాన్, ఇస్మాయిల్, చాతల్ల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

## నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం చేపట్టాలి



**పర్వతగిరి/జూలై16(జర్నలిస్ట్ వార్త):** నిబంధనల ప్రకారం ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపీడీవో శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కొంకపాక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయుటకు ఆదేశాలు ఇచ్చారు. పనులు చేసిన ప్రకారం బిల్లులు మంజూరు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శేషు, కార్యదర్శి సదానందం, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి/జులై16(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కారోబార్ కందికట్ల సురేష్ కూతుర్లు సాయి చైతన్య,చందనశ్రీ ల నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ కార్యక్రమం లో బుధవారం బి ఆర్ ఎస్ నాయకులు మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,బద్దం వేణుగోపాల్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, తాజా మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు దొమ్మటి సుభాష్,చిప్ప శ్రీనివాస్,సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, తాటికాయల భాస్కర్, పెద్దగోని జీవన్, ఐత జంపి, పిరని రాజు తదితరులు పాల్గొన్నారు.

### కాట్రపల్లిలో వరుణ దేవుడి కోసం

# గ్రామ దేవతలకు జలాభిషేకం

**హుజురాబాద్/జూలై16(జర్నలిస్ట్ వార్త):** వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న కాట్రపల్లి గ్రామ ప్రజలు వరుణ దేవుడి కరుణ కోసం గ్రామ దేవతలకు ఘనంగా జలాభిషేకం నిర్వహించారు. ఎండిపోతున్న పంటలను కాపాడాలని, పాడి పశువులు సమృద్ధిగా వృద్ధి చెందాలని కోరుతూ గ్రామస్తులంతా ఏకమై ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని చేపట్టారు.వేసవి కాలాన్ని తలపించేలా ఉన్న ప్రస్తుత వర్షాకాల పరిస్థితులతో రైతులు, గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో భగవంతునిపై విశ్వాసంతో, తమ గ్రామ దేవతలైన హనుమాన్ దేవాలయం, సీతారామచంద్ర వారి దేవాలయం, శివాలయం, భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి, పోచమ్మ తల్లి దేవాలయం, ఎల్లమ్మ తల్లి దేవాలయం, నాగేంద్ర స్వామి దేవాలయం, కట్ట మైసమ్మ, గడి మైసమ్మ, దుర్గమ్మ తల్లి దేవాలయాల్లో ప్రత్యేక జలాభిషేకాలు నిర్వహించారు. గ్రామస్థులు తమ చేతులతో బిందెల కొద్దీ నీటిని తెచ్చి గుళ్లలోని దేవతా విగ్రహాలపై పోస్తూ, వానలు కురవాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ



ఎంపిటిసి రావుల అనిత వెంకట్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెరుమాండ్ల బిక్షపతి, కాసగొని కిరణ్, బాణాల కుమార్, బొల్లా చంద్రమౌళి, రావుల సురేందర్, ముప్పు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు. తమ గ్రామానికి వర్షాలు కురిసి, పంటలు పండి, పశు సంపద వృద్ధి చెందాలని గ్రామ ప్రజలంతా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ జలాభిషేకంతో వరుణ దేవుడు కరుణిస్తాడని గ్రామ ప్రజలు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.



# జిల్లాలో టీబీని వ్యాధిని నిర్మూలించడలో ప్రైవేటు వైద్యుల సహకారం ఎంతో అవసరం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/జూలై16(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో టీబీని వ్యాధిని నిర్మూలించడలో ప్రైవేటు వైద్యుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు, సింగరేణి వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబిని నిర్మూలించడంలో ప్రైవేటు వైద్యుల పాత్ర ఎంతో అవసరమని అన్నారు.జిల్లాలో టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థతోపాటు ప్రైవేట్ వైద్యుల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1695 మందికి పరీక్షలు నిర్భహించారని తెలిపారు. జూన్ 9 జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని 100 రోజుల్లో 95 వేల మందికి టిబి పరీక్షలు చేయాల్సి ఉన్నదని, ఐదు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్స్ రే కేంద్రాలున్నాయని, వీటి వల్ల నిర్ణీత వ్యవధిలో పరీక్షలు పూర్తి చేయలేకపోతున్నామని కాబట్టి ప్రయివేటు వైద్యులు, ఎక్స్ రే కేంద్రాల నిర్వాహకులు సహకారం అందించాలని సూచించారు. టీబీ వ్యాధి గ్రస్థులను త్వరితగతిన గుర్తించి వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. టీబీ నిర్ధారణలో ఎక్స్ రే, నాట్ పరీక్షలు చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే గుర్తించిన కేసులను డిజిటల్ నిక్షేపణ యాప్ (నిక్షయ్)లో నమోదు చేయాలని, వ్యాధి గ్రస్థులకు పోషకాహారం అందించే లక్ష్యంతో నిక్షయ పోషణ యోజనకు మద్దతు ఇవ్వాలని వైద్యులను కోరారు. ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ సోకిన వ్యక్తులనుగుర్తించిన వారి సమాచారం ఇవ్వాలని తెలిపారు.ప్రైవేట్ ఆస్పత్రుల సమాచారం మేరకు రోగి నివసించే ప్రాంతాలలో పారిశుధ్య పనులు చేపట్టి, మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధి వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా నవీన్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా వెంకటేశ్వర్లు, ఇంఛార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా శ్రీదేవి, డా ఉమారాణి, ఐఎంఏ ప్రెసిడెంట్ డా కిరణ్ కుమార్, సింగరేణి సూపరింటెండెంట్ డా గోపి, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీనివాస్, డెమో శ్రీదేవి, ఎక్స్ రే యూనిట్ల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న ఇల్లందులో జరుగు అరుణోదయ రాష్ట్రస్థాయి సదస్సు జయప్రదం చెయ్యాలి

- గుర్రం అజయ్



**నర్సంపేట/జూలై16(జర్నలిస్ట్ వార్త):** ఈనెల 19న ఇల్లందులో జరుగు అరుణోదయ రాష్ట్రస్థాయి సదస్సు జయప్రదం చెయ్యాలని గుర్రం అజయ్ అన్నారు. బుధవారం నర్సంపేట లోని సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ ఆఫీసులో కరపత్రాల ఆవిష్కర్ణ చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీస్తూ విభజించు పాలించు అనే నీతిని బిజెపి అవలంబిస్తుందని కలిసి ఉన్న ప్రజల మధ్య కులమతాలకు పేరుతో వైరాగ్యం సృష్టిస్తూ దేశంలోని దళిత మైనార్టీలపై దాడు లు చేసిందని ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తుందని ఇందులో భాగంగానే అడవి ప్రాంతంలో పోలీసు మిలిటరీ బలగాలతో నింపి అడవిలో నివసిస్తున్న ఆదివాసులను హింసించి చంపుతున్నారని ప్రశ్నించే మేధావులను జైల్లో నిర్బంధిస్తున్నారని కళాకారులుగా దీనిని వ్యతిరేకించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగంలోనే హక్కుల కోసం నిర్వహించే ఉద్యమానికి ప్రజలంతా ఆసరాగా నిలవాలని జులై 19న ఇల్లందులో జరుగు రాష్ట్రస్థాయి అరుణోదయ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రవితేజ ఉషాకిరణ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు యువత మండల అధ్యక్షుడు రేసులో గుమ్మ హరి

**తల్లాడ/జులై16(జర్నలిస్ట్ వార్త):**



తల్లాడ మండలం తెలుగుదేశం పార్టీతెలుగు యువత నాయకుడిగా, కార్యకర్తల హృదయాలలో చెరగని స్థానం సంపాదించుకుని, నాయకుల అడుగుజాడలో నడుస్తూ, ప్రజల ఆశయాలను సాకారం చేస్తూ, కార్యకర్తల ఆరాధ్య నాయకుడిగా ఎదిగిన మన యువ నాయకు డు గుమ్మ హరి, నూతన తల్లాడ మండలం తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు గా గుమ్మ హరి కి పదవి ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ యువకులు మండల పరిశీలన ఉందన్నారు.

# మండుతున్న ఎండలతో వరి నారు ఢీలా.

### రైతులు ట్యాంకర్ లతో వరి నారు మడిలకు బిందెలతో నీరు

**బయ్యారం/జులై16(జర్నలిస్ట్ వార్త)**



మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలంలో తీవ్ర వర్షా బావ కారణంగా , మండుతున్న ఎండలు రైతులు కండ్లెదుట వరి నారు మడులు ఎండి పోవడం గమనించి ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ లతో నీటిని తెచ్చి వాటిని తుడుపు తున్నట్లు రైతులు తెలిపారు.వివరాలలోకి వెలితే కస్తూరి నగరం గ్రామంలో కొంత మంది గిరిజన రైతులు 25 కేజీలు జై శ్రీరాం విత్తనాలను సుమారుగా 15 వందలకు కొనుగోలు చేశామని,నారు ఎండి పోయిన తరువాత వర్షాలు పడితే, సమయానికి నారు లేక పోతే ,పొలం బీడు అవుతుందని,వ్యయ ప్రయాసాలను లెక్క చేయకుండా నారుకు బుధవారం నీటిని అందించి బ్రతికిస్తున్నామని తెలిపారు.

## బయ్యారం మండలంలో గంజాయి కలకలం..?

**మహబూబాబాద్ బ్యూరో/ జులై16(జర్నలిస్ట్ వార్త):**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఇల్లందు -గంధంపల్లి ప్రధాన రహదారిపై బుధవారం కొత్త పేట పంచాయతీ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాని పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారు ఎవరు..? ఎన్ని కేజీలు గంజాయి దొరికిందో..? పూర్తి వివరాలు పోలీసులు వెల్లడిస్తే గాని మరింత సమాచారం వెలువడే అవకాశం ఉంది. దీనిపై ఎస్సై తిరుపతిని ఫోన్ లో దిశ వివరణ కోరగా గాంజా రవాణా చేస్తుండగా కొంత మందిని పట్టుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కేసు పూర్తి వివరాలు త్వరలో వెల్లడి చేస్తామని తెలిపారు.

## భవిష్యత్ తరాల కోసమే వనమహోత్సవం

### జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి/జూలై16(జర్నలిస్ట్ వార్త):** భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహోత్సవ కార్యక్రమ లక్ష్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించగా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఎస్పీ గారు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పోలీసులు ముందుండాలని, అన్ని పోలీసు స్టేషన్లలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆదేశించారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ నైపుణ్యాలపై ఉచిత శిక్షణ

**మహబూబాబాద్ భ్యూరో/జులై16(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ నైపుణ్యాలను పెంపొందించడానికి హైదరాబాద్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహ స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణ (04) రోజులు ఇవ్వబడుతుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్, భోజన మరియు వసతి సదుపాయం కల్పించబడుతుందని అన్నారు.వయస్సు: 21 నుండి 30 సంవత్సరాల వరకు విద్యార్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత,ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం (ఎంబిసి 36 కులాల వారు మాత్రమే),ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షల వరకు మరియు పట్టణ ప్రాంతంలో రూ.2.00 లక్షల వరకుకావున, మహబూబాబాద్ జిల్లాలోని అత్యంత వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతీ యువకులు 22 వరకు ఆన్లైన్ వెబ్సైట్ **tgobmms.cgg.gov.in** ద్వారా దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారాలకు సంబంధిత ధృవ పత్రాలను జతపరిచి జిల్లాలోని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి గారి కార్యాలయంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ 22 సాయంత్రం 5:00 గంటల లోగా సమర్పించాలని గారు తెలిపారు.ఈ శిక్షణను జిల్లాలోని / రాష్ట్రంలోని ఎంబీసీ నిరుద్యోగ యువతీ యువకులు మెరుగైన ఉపాధికి వాడుకోవాలని, మరిన్ని బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సంప్రదించగలరని కోరారు.

## పిన్ కోడ్ మార్పు ప్రజలకు విజ్ఞప్తి

**మహబూబాబాద్ భ్యూరో/జులై16(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజారు ప్రాంత ప్రజలకు , ఇప్పటి వరకు వారు ఉపయోగిస్తున్న 50610 1 పిన్ కోడ్ బదులుగా, ఇప్పటి నుండి 506102 పిన్ కోడ్ ఉపయోగించాల్సిందిగా మహబూబాబాద్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫిస్ ఎండి . నయీముద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈసందర్భంగా ఇటీవల వచ్చిన సాంకేతిక మార్పుల వల్ల ఉత్తరాల డెలివరీ జాప్యం తగ్గించుటకు పిన్ కోడ్ మార్పు అవసరం ఉందని, ముఖ్యంగామహబూబాబాద్ కొత్త బజారు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రభుత్వ కార్యాలయాలు,ఉద్యోగులు మరియు అన్ని వర్గాల ప్రజలు దీనిని గమనించి 506102 పిన్ కోడ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

